ప్రజాశక్తి

మంగళవారం 29 నవంబర్ 2022 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రాజధానిలో 'నిశ్శబ్దం' !

సుప్రీం తీర్పుతో నైరాశ్యం ప్రభుత్వానికి ఊరట

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధిపై గత మార్చిలో హైకోర్టు ఇచ్చిన తీర్పులోని కొన్ని అంశాలపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో ఆ ప్రాంతంలో నిశ్శబ్ద వాతావారణం నెలకొంది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయాలపై రాజధానిలో రైతులు కొంత నిరాశకు గురయ్యారు. ప్రధానంగా రాజధానిలో అభివృద్ధి పనులకు సంబంధించి హైకోర్టు నిర్ధేశిత కాలపరిమితిని విధించడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. అంతేగాకుండా అభివృద్ధి అంతా ఒకేచోట కేంద్రీకరించాలా అని ప్రశ్నించింది. కాలపరిమితి లేకపోతే తమ పరిస్థితి ఏమిటన్నదీ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే తమకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఎప్పటికి దక్కుతాయోనని రైతులు తీవ్ర గందరగోళంలో ఉన్నారు. రాజధానిని అభివృద్ధి చేయకపోతే తమ ప్లాట్లకు ధరలెలా వస్తాయన్నది రైతులను వేధిస్తున్న ప్రశ్న. రాజధానికి భూములిస్తే మీకు ఎంతో మేలు జరుగుతుందని గత ప్రభుత్వం రైతులకు ఆశపెట్టింది. 2015లో భూములు తీసుకున్న అప్పటి ప్రభుత్వం 2018 నాటికి అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వాల్సి ఉంది. గత ప్రభుత్వం వారికి ప్లాట్లు ఇవ్వలేకపోయింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏమాత్రం పట్టించుకోలేదు. ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని రైతులు మదనపడుతున్నారు. రాజధాని భూ సమీకరణలో భూములిచ్చిన దాదాపు 24 వేల మంది రైతులతోపాటు 29 గ్రామాల పరిధిలో భూములు కొని పెట్టుబడి పెట్టి తీవ్ర నైరాశ్యంలో ఉన్న వారికి కూడా సుప్రీంకోర్టు ఉత్తర్వులు తీవ్ర అయోమయంలోకి నెట్టాయి. గత ప్రభుత్వ హయాంలో రైతుల వద్ద భూములు కొని సమీకరణలో ఇచ్చిన వారు తాము నిండా మునిగిపోయామని వాపోతున్నారు. మొత్తంగా సుప్రీంకోర్టులో జరిగిన వాదప్రతివాదనలు, న్యాయమూర్తులు ప్రభుత్వం తరపున వాదించిన న్యాయవాదులను ప్రశ్నించిన తీరు, తుదిగా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఉత్తర్వులు తదితర అంశాలు తీవ్ర కలకలం రేపాయి. సుప్రీంకోర్టు ఉత్తర్వులు తమకు ఊరట కలిగించేవిగా ఉన్నాయని అధికార వైసిపి నాయకులు కొంతమంది సంతోషంగా ఉన్నారు. అయితే

రైతులు మాత్రం సిఆర్‌డిఎ విషయంలో ఇప్పటికీ తమ వాదనకు ఢోకా లేదని భావిస్తున్నామని చెబుతున్నారు. వైసిపి ప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేస్తుందన్న నమ్మకం తమకులేదని అమరావతి ఐక్య కార్యచరణ సమితి నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. అభివృద్ధి చేయడానికి కాలపరిమితిని మాత్రమే సుప్రీంకోర్టు తప్పు పట్టిందని, మిగతా అంశాల్లో రైతుల ప్రయోజనాలకే మొగ్గుచూపిందనే వాదన కూడా ఉంది. వచ్చే ఏడాది జనవరి 31వ తేదీకి సుప్రీంకోర్టు ఈ కేసును వాయిదా వేయడంతో అప్పటి వరకు ఈ ప్రతిష్టంభన కొనసాగనుంది.

2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకు రాజధాని ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదు. అంతేగాక 2019 డిసెంబరు 17న శాసనసభలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేసిన మూడు రాజధానుల ప్రకటనతో 29 గ్రామాల్లో రైతులు ఒక్కసారిగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. అంతేగాక అమరావతి ఐక్య కార్యచరణ సమితిగా ఏర్పడి 2019 డిసెంబరు 18 నుంచి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు విరామం లేకుండా 1077 రోజులుగా రైతులు తమ ఆందోళనను వివిధ రూపాల్లో కొనసాగిస్తున్నారు. టిడిపి ప్రభుత్వ హయంలో 33,700 ఎకరాల భూమిని భూ సమీకరణ ద్వారా రైతులు సిఆర్‌డిఎకు ఇచ్చారు. అందుకు ప్రతిగా అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇస్తామని

2లో



పెదనందిపాడులో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాశం రామారావు తదితరులు

మహోన్నత వ్యక్తి జ్యోతిరావుపూలే

గుంటూరు, పల్నాడు జిల్లాలో ఘన నివాళి

వార్తలు లోపలి పేజీల్లో

బాధితులందరికీ నష్టపరిహారం ఇవ్వాలి

సిపిఎం నగర కార్యదర్శి నళినీకాంత్

మాట్లాడుతున్న కె నళినీకాంత్

ప్రజాశక్తి-గుంటూరు : డొంక రోడ్డు విస్తరణలో నష్టపోతున్న చంద్రయ్య నగర్ బాధిత కుటుంబాలన్నిటికీ గత ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించినట్లు, ప్రస్తుత ప్రభుత్వం కూడా చెల్లించాలని సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ డిమాండ్ చేశారు. 30వ తేదీన జరిగే జిఎంసి కౌన్సిల్ సమావే శంలో బాధితులకు సానుకూలంగా నిర్ణయం చేయపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సోమవారం బ్రాడీపేటలోని సిపియం కార్యాలయంలో నళినీకాంత్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2012లో ఇచ్చిన నోటీసుల ఆధారంగానే చట్టబద్ధంగా విస్తరణ పనులు పునః ప్రారంభించామని చెబుతున్న అధికారులు, ఆ నోటీసులో జీవో ఎంఎస్ నెంబర్ 281 ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని పేర్కొన్నా ఎందుకు సిద్ధపడట్లేదని ప్రశ్నించారు. అప్పట్లో రోడ్డు విస్తరణలో ఇంటి స్థలం కోల్పోతున్న వారికి ముందస్తు నోటీసులు

2లో

మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

జిల్లా రైతులకు రూ. 24.3 కోట్లు రాయితీ

- పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా

ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి మూడు విడతలుగా జిల్లాలో ఇప్పటివరకు 89,110 మంది రైతులకు సుమారుగా రూ.24.3 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. నష్టపరిహార పెట్టుబడి రాయితీని రూ. 200 కోట్లు సీఎం కంప్యూటర్ మీటర్ నొక్కి రైతులు ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. అందులో రూ.40 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద, రూ.160 కోట్ల వడ్డీ రాయితీ కింద జమ చేశారని తెలిపారు. పల్నాడు జిల్లాలో ఖరీఫ్-2019లో 44,796 మంది రైతులకు రూ.12.86 కోట్లు, 2019-20 లో 25646 మంది రైతులకు రూ.6.44 కోట్లు, ఖరీఫ్-2022 సంబంధించి 18,668 మంది రైతులకు రూ.ఐదు కోట్ల మేరా జమ వేశారన్నారు. రబి-2020-21, ఖరీఫ్-2021 క్లైములు మరియు గత సంవత్సరంలో చెల్లింపు కానీ క్లైములు వెరసి 46,477 మంది రైతులకు సోమవారం రూ.13.11 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

2లో



చెక్కును రైతులకు అందచేస్తున్న గుంటూరు జిల్లాకలెక్టర్ తదితరులు

రూ.8.86 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ రాయితీ

ప్రజాశక్తి-గుంటూరు

రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ సొమ్ముతో పాటు గతంలో వివిధ సాంకేతిక కారణాల వల్ల చెల్లింపులు పొందని వారి అకౌంట్లలో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్. శివరామకష్ణ, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఎం.పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్. వెంకటేశ్వర్లు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లాలో వైయస్సార్ సున్నా వడ్డీ పంట ఋణాల పథకం

2లో

తృతీయ వర్ధంతి

మాకు విద్యాబుద్ధులు నేర్పించి,
సమాజంలో సంస్కారవంతులుగా తీర్చిదిద్ది,
ఉపాధ్యాయునిగా వేలాది మంది
విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు
బాటలు వేసి, ఐక్యఉపాధ్యాయ
సంఘం విస్తృతికి అవిరళ కృషి
సల్పిన మీరు భౌతికంగా
దూరమైనా ఎప్పటికీ
మాకు ఆదర్శప్రాయులే....
అశ్రునయనాలతో
అరుణాంజలి ఘటిస్తూ....

కీ॥శే॥ రావిపాటి వెంకటేశ్వర్లు గారు
జననం : 1-7-1933 మరణం : 29-11-2019
రిటైర్డ్ హిందీ మాస్టర్ లూధరన్ హైస్కూల్ - యడ్లపాడు

భార్య: రావిపాటి అచ్చమ్మ

మనుమలు - మనుమరాళ్ళు
రావిపాటి చైతన్య - మన్విత
రావిపాటి కోటేశ్వరరావు - లావణ్య
రావిపాటి మనోజ్ - జాహ్నవి
రావిపాటి ధీరజ్
మునిమనుమడు రావిపాటి అవ్యాన్‌రామ్
ముని మనుమరాలు రావిపాటి అష్వి

కుమారులు - కోడళ్ళు
రావిపాటి అజయ్ కుమార్ - అరుణ
రావిపాటి విజయనారాయణరావు - మాధవి
లింగారావుపాలెం,
యడ్లపాడు మండలం

బాధితులందరికీ నష్టపరిహారం ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

ఇచ్చారని, వాటి ప్రకారమే రిజిస్టర్ ఇళ్లతో పాటు బి ఫారం ఇళ్లకు కూడా రెండు రెట్లు టి.డి.ఆర్ బాండ్లును నష్ట పరిహారంగా ఇచ్చారని తెలిపారు. తాజాగా పున:ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులలో నష్టపోతున్న బి.ఫారం ఉన్న వారికి నష్టపరిహారం చెల్లించకపోవటం అన్యాయమన్నారు. జగన్ ప్రభుత్వం బి.ఫారం ఉన్న ఇళ్లను రిజిస్ట్రేషన్ చేస్తామని అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. రాజధానికి సేకరించిన అసైన్డ్ భూములకు, విజయవాడ దుర్గగుడి ఫ్లై ఓవర్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బి.ఫారాలకు కూడా పరిహారం ఇచ్చారని గుర్తు చేశారు. పేదలకు నష్టపరిహారం ఎగ్గొట్టేందుకు కుంటి సాకులు వెతకకుండా న్యాయం చేయాలని, అప్పటివరకు విస్తరణ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు, నాయకులు షేక్ ఖాశీం షహీద్‌లు పాల్గొన్నారు.

రాజధానిలో 'నిశ్శబ్దం' !

(మొదటిపేజీ తరువాయి)

అప్పటి ప్రభుత్వం చెప్పింది. మూడేళ్లలోగా అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇస్తామని సిఆర్‌డిఎ చట్టంలో పేర్కొన్నారు. అయితే టిడిపి హయాంలో ఈ రైతులకు కాగితాల్లో ప్లాట్లు ఇచ్చినా వాటిని అభివృద్ధి చేయలేదు. ఈలోగా ప్రభుత్వం మారింది. 2019 మే 30న అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రాజధాని అభివృద్ధిపై దృష్టి సారించకపోగా, అదే ఏడాది డిసెంబరు 17న మూడు రాజధానులపై చేసిన ప్రకటన 29 గ్రామాల్లో కలకలం రేపింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 1077 రోజులపాటు రైతులు అలుపెరగని పోరాటం చేశారు. గత ఏడాది నవంబరు 22న సిఎం జగన్ అసెంబ్లీలో మూడు రాజధానులు, సిఆర్‌డిఎ చట్టం రద్దు బిల్లులను ఉపసంహరించుకుంటున్నట్టు అసెంబ్లీలో ప్రకటించారు. ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకుంది. మార్చిలో హైకోర్టు తీర్పు మేరకు రాజధానిని అభివృద్ధి చేయకుండా మళ్లీ మూడు రాజధానుల నినాదాన్ని అందుకున్నారు. రైతులు చేస్తున్న ఉద్యమానికి అధికారంలో వైసిపి తప్ప మిగిలిన అన్ని పార్టీలూ రైతుల ఉద్యమానికి మద్ధతు పలికాయి. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ద్వంద్వ వైఖరి ప్రదర్శించింది. ఢిల్లీని తలదన్నే రాజధానిని నిర్మిస్తామని 2015 అక్టోబరు 22న అమరావతి శంకుస్థాపన సందర్భంగా ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ...ఇంత వరకు ఆ ప్రకటనకు తగ్గట్లుగా వ్యవహరించలేదు. అమరావతి రాజధాని విషయంలో తమ ప్రమేయం లేదని, ఇది రాష్ట్ర ప్రభుత్వ అంశమని హైకోర్టులో మూడు దఫాలుగా అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్ర హోం శాఖ...రాజకీయంగా మాత్రం రైతులకు మద్ధతు పలుకుతున్నట్లు ప్రచారం చేసుకుంటోంది. ఈ విషయంలో బిజెపి ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని రాజధాని ప్రాంత రైతుల అభిప్రాయంగా ఉంది. రాజధానిగా అమరావతి కొనసాగింపుపై అన్ని రాజకీయ పార్టీల నుంచి హైకోర్టు అభిప్రాయాలు సేకరించింది. ఆ తర్వాత అనూహ్యంగా హైకోర్టు ఇచ్చిన తీర్పు రైతులకు ఊరట కల్పించింది. హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కొన్ని అంశాలపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో రాజధాని ప్రాంతంలో నిశ్శబ్ద వాతావారణం నెలకొంది.

జిల్లా రైతులకు రూ.24.3 కోట్లు రాయితీ

మొదటిపేజీ తరువాయి

శివశంకర్ లోతేటి మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ. మురళి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సహాయ వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రూ.8.86 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ రాయితీ

మొదటిపేజీ తరువాయి

2022 రబీ, 2021 ఖరీఫ్ క్రింద 27,741 మంది రైతులకు రూ.6.49లక్షలు వడ్డీ రాయితీ చెక్కును రైతులకు అందజేసారు. అలాగే జిల్లాలో 2022 సెప్టెంబర్,అక్టోబర్ మాసములలో కురిసిన భారీ వర్షాల వలన పంట నష్ట పోయిన 460 మంది రైతులకు, 2021 నవంబర్‌లో భారీ వర్షాల వల్ల పంట నష్టపోయి పెట్టుబడి సాయం జమకాని 2032 మంది రైతులకు అందించే పెట్టుబడి సాయం రూ.2,37,65,805ల చెక్కును రైతులకు అందించారు.

మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే

గుంటూరు, పల్నాడు జిల్లాలో ఘన నివాళి

ప్రజాశక్తి - పెదనందిపాడు

అంటరానితనం, అస్పృశ్యతలకు వ్యతిరేకంగా సంఘసంస్కర్తగా, మహిళల చదువుల కోసం పాటుబడిన మహోన్నత వ్యక్తి పూలే అని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. సోమవారం పెదనందిపాడులో నాయకులు డిరమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన పూలే 132వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. పూలే కుల వివక్ష, అంటరానితనం, మహిళల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని తెలిపారు. వారి సహధర్మచారిణి సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పి, మహిళా చైతన్యం, అభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్, పూలే లాంటి నాయకులు కేవలం కొన్ని వర్గాల నాయకులు కాదని, భారతదేశ అభ్యున్నతికి పాటుపడిన నాయకులని అందరూ గుర్తుంచుకోవాలని చెప్పారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా, ఇంకా దేశంలో కుల వివక్ష, అంటరానితనం, మహిళల పట్ల చిన్నచూపు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులను రూపుమాపటానికి మనం ఉమ్మడిగా పోరాటం చేయటమే వారికి ఇచ్చే నివాళి అని తెలిపారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, బండి శంకర్రావు, చుక్క యానాదులు, మద్దూరి రమణ, డి భువనేశ్వరి, కొత్త శివ నాగేశ్వరరావు, డి జయశంకర్, పసుపులేటి శేషగిరిరావు, పి సలీం పాల్గొన్నారు.

బ్రాడీపేటలో పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా, స్థానిక బ్రాడీపేటలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో పూలే చిత్రపటానికి సంఘ నాయకులు పూమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు భావన్నారాయణ మాట్లాడుతూ పూలే జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని అన్నారు. నేటికీ అణగారిన వర్గాలు ఆడపిల్లలు చదువుకు దూరం అవుతున్నారని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం పూలే ఆశించిన లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని, మూఢాచారాలు పెంపొందించే ఉందని అన్నారు. ప్రైవేటీకరణను మరింత పెంచి పోషిస్తుందని అన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం.బాలాజీ, నాయకులు సుదీర్, నాగుర్‌బి, రూపస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగినులపై వేధింపులకు పాల్పడితే చర్యలు

- జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి

ప్రజాశక్తి-గుంటూరు : ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో పని చేసే మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై లైగింక వేధింపు నిరోధక చట్టం-2013 ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాలులో 'మహిళలపై హింసా నిర్మూలన కోసం అంతర్జాతీయ దినం' సందర్భంగా, నవంబర్ 25 నుండి డిసెంబర్ 10వ తేది వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా జెసి రాజకుమారి, డిఆర్ఒ చంద్రశేఖర్‌రావు, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి, సాధికారత అధికారి బి.మనోరంజని, సఖి/దిశ లాయర్ ఎ.విజయలక్ష్మీతో కలసి సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో 10 మందికిపైగా ఉద్యోగులు పనిచేసే ప్రదేశాలలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటని ఏర్పాటు చేయాలన్నారు. 10 మందికి తక్కువుగా ఉద్యోగులున్నచోట ఆయా శాఖల అధికారులపైనగానీ, యజమానిపైనగానీ ఫిర్యాదు

చేయాల్సి వచ్చినప్పుడు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన స్థానిక ఫిర్యాదుల కమిటీకి అందించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లలిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంట కాలువలకు నీరు నిలుపుదల

ప్రజాశక్తి- దుగ్గిరాల

దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లి మండల పరిధిలోని పంట కాలువల చానల్స్‌కు నీటి సరఫరా నిలిపివేసినట్లు జల వనరుల శాఖ సెంట్రల్ సబ్ డివిజన్ మెయిన్ కెనాల్ సెక్షన్ ఏఈ ఇరగాని వనిత తెలిపారు. ఈ మండలాల్లోని వరి చేలు కోతకు వచ్చినందున నీటినీ నిలుపుదల చేసినట్లు తెలియజేశారు. నిజాంపట్నం తూర్పు, పడమర, పడవల కాలువలకు నామమాత్రపు నీటిని విడుదల చేస్తుండగా బాపట్ల జిల్లాలోని బాపట్ల, చీరాల, తదితర ప్రాంతాలలో ఆలస్యంగా నాట్లు వేశారని అందువలన కొమ్మమూరు కాలువకు మరో రెండు నెలల పాటు నీటిని విడుదల చేస్తామన్నారు చెరువులకు ఇప్పటికే ఒక పర్యాయం తాగునీటిని విడుదల చేశామన్నారు. ఇప్పటివరకూ నిజాంపట్నం తూర్పు కాలువకు 65, పడమర కాలువకు 15 పడవల కాలువకు 190, రేపల్లె కాలువకు 492 కొమ్మమూరు కాలువకు 1850 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఆమె తెలిపారు.

భూముల రీసర్వేలకు సహకరించాలి

ప్రజాశక్తి-కొల్లిపర

ప్రభుత్వం చేపడుతున్న భూముల రీ సర్వేలకు మండలంలోని వ్యవసాయ రైతులు, గ్రామస్తులు సహకరించాలని తహశీల్దార్ నాంచారయ్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు. భూమి యజమానులు వారి పట్టాదారు పాస్ పుస్తకం, వ్యవసాయ భూముల దస్తావేజులు, ఆధార్ కార్డు, నివాస ధృవీకరణ పత్రం, రెండు ఫోటోలు, బ్యాంకు డీటెయిల్స్‌లను గ్రామ రెవిన్యూ అధికారికి, గ్రామ సర్వేయరుకు, సచివాలయంలో కానీ త్వరగా అందజేయాలని అన్నారు. వ్యవసాయ భూ సర్వేలో తప్పులు దొరలకుండా సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహశీల్దార్ నాంచారయ్య

ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళతాం

ప్రజాశక్తి-తెనాలి

ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలను మోసం చేస్తున్న తీరును సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో తీసుకెళతామని రాష్ట్ర సర్వే టీమ్ ప్రతినిధి హరితేజ అన్నారు. స్థానిక మారీసుపేటలోని పెండేల వెంకట్రావ్ కల్యాణ మండపంలో సోమవారం టిడిపి నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్ల అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసిన ప్రభుత్వం వాటికి బిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ మోసపూరిత పాలనను ప్రతిపక్షంగా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు

సంక్షేమం ముసుగులో వనరుల దోపిడి

ప్రజాశక్తి-కొల్లిపర

సంక్షేమ ముసుగులో ప్రభుత్వం వనరులను దోపిడీ చేస్తుందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు . సోమవారం జన జాగృతి యాత్ర (బాదుడే బాదుడు) కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తూరు లంక అన్నవరపు లంక గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ పరిమితికి మించి ఇసుక తవ్వకాలు చేపట్టడం వలన లంక వ్యవసాయ భూములు ఎకరాలకు ఎకరాలు కోతకు గురి అవుతున్నాయని అయినా తమ స్వలాభం కోసం ప్రభుత్వం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు .కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బి. చిన్నకోటిరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అమృతరాజు, ఇ.గోవర్ధన్‌రెడ్డి, జి. విజయ సారథి, ఏ .అప్పయ్య , రవి , రమేషు, అశోకు, శివరామిరెడ్డిలు పాల్గొన్నారు

మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గానికి ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి -తెనాలి: తెనాలి వ్యవసాయ మార్కెట్ కిమటీ నూతన పాలకవర్గానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సోమవారం పాలకవర్గాన్ని ఆమోదిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి ఉత్తర్వులిచ్చారు. ఆ ఉత్తర్వుల మేరకు గౌరవ చైర్మన్‌గా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, చైర్‌పర్సన్‌గా కొల్లిపర మండలానికి చెందిన అవుతు సీత, వైస్‌చైర్మన్‌గా పట్టణానికి చెందిన వంపుగళ్ళ కృష్ణ, సభ్యులుగా రేపూడి జ్యోత్స్న, భట్టిప్రోలు వెంకటలక్ష్మి, ఊరబండి ఆదిలక్ష్మి, రావి ప్రశాంతి, బాలరాజు నాగమణి, ధరణికోట నాగమల్లేశ్వరి, మాలోతు భిక్షాలు నాయక్, యల్లావుల వివి మోహనరావు, అబ్దుల్ ఖాదర్ జిలాని, టి. లక్ష్మికోటేశ్వరరావు, జి.తులసీ భగవానులు, అచ్యుత సాంబశివరావు, తాడిపత్రి హరిప్రసాద్‌లు ఉన్నారు. త్వరలో బాధ్యతల స్వీకరణ చేయనున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి రూరల్

రూరల్ గ్రామం కఠెవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. సాధారణ రకం 75 కేజీల బస్తా ధర రూ.1530 అని, ఏ గ్రేడురకం రూ.1545గా చెప్పారు. అలాగే 17 శాతం వరకూ తేమ ఉన్నా కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బండికళ్ళ ప్రసాద్, జెడ్పీటిసి పిల్లి ఉమాప్రణతి, జిడిసిఎంస్ సిబ్బంది ప్రశాంత్, పవన్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పత్తిపాడు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్తిపాడు ఎంపిపి దాసరి అన్నమ్మ సోమవారం వంగిపురం ఆర్‌బికే కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్మించిన ధర గ్రేడ్ ఏ ధాన్యం బస్తాకు రూ.1545 లుగా నిర్ణయించారు. సాధారణ బస్తాకు రూ.1530 లుగా నిర్ణయించగా ఏ గ్రేడ్ ధాన్యం కింటాకు రూ.2060లు,సాధారణ ధాన్యం కింటా ధర రూ. 2040లుగా నిర్ణయించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడిసిఎంఎస్ సెక్రెటరీ అంబటి కృష్ణ, వివిఏ చరణ్, వైసీపీ మండల అధ్యక్షులు గట్టు విజయ్, వంగిపురం గ్రామ రైతు సలహా మండలి చైర్మన్ చెరుకూరి శ్రీనివాసరావు, పుప్పాల వినోద్ కుమార్, జి.పరమారెడ్డి,కె.రాజశేఖర్ రెడ్డి, కె.వెంకటసుబ్బారావు, షేక్ సలాం దాసరి రామారావు , సుబ్బారెడ్డి ,అమృతయ్య పాల్గొన్నారు.

షైన్ బాల బాలికలకు నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

గన్నవరం టెక్ మహేంద్ర సాఫ్ట్వేర్ కంపెనీ గన్నవరం బ్రాంచ్ ఆధ్వర్యంలో కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి చినకాకాని షైన్ ఆనంద శరణాలయం బాల బాలికలకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ, స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు లావు దివ్య, మైనేని శ్రీనివాస ప్రదీప్, కళ్యాణ్, శ్రీనివాసరెడ్డి, జయపాల్, షైన్ ఫౌండేషన్ చైర్మన్ డీజీ నాయక్, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి పాల్గొన్నారు.

బాల బాలికలకు పుస్తకాలను అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

కాజాలో అన్నదానం

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

మండల పరిధిలోని ఖాజా గ్రామంలో సూపర్ స్టార్ కృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ నటించిన సినిమాలు; రాజకీయాలు, సాధించిన విజయాల గురించి సభలో మాట్లాడారు. ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో కృష్ణా నటించిన అగ్నిపర్వతం, అల్లూరి సీతారామరాజు, మోసగాళ్లకు మోసగాడు సినిమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాళహస్తి నల్లిపోయిన, చెన్ను కాటంరాజు తాడిబోయిన నాగేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తాడేపల్లి

విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం మంగళవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కృష్ణా కరకట్ట, విజయవాడ క్లబ్‌రోడ్డు, ఆశ్రమం రోడ్డు, విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని డిఈ ఎ.సత్యనారాయణ, ఎఈ కె.నాగమల్లేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి- తెనాలి

స్థానిక నాజరు పేటలోని సెయింట్ పాల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలను సోమవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎంఏ లింకన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ, ఎందరో విద్యార్థులకు ఉపాధిని కల్పించిన కళాశాల పనితీరు అభినందనీయమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఆర్ షీలా సుజని, అధ్యాపకులు కీర్తి అబ్రహం, కోట కిరణ్, న్యాయవాది జంపని పాల్ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు

ఫ్రెషర్స్ డే లో అధ్యాపకులు, విద్యార్థులు

ఆరాధ్యకు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి- మంగళగిరి

నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్ షిప్-2022 పోటీలలో పట్టణంలోని కొత్తపేట సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన మన్నెం ఆరాధ్య ప్రధమ స్థానంలో నిలిచి మెడల్ ప్రశంస పత్రాన్ని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ భాగ్యరాజు సోమవారం అభినందించారు. పిల్లలు చదువుతోపాటుగా క్రీడలు కరాటి వంటి వాటిపై దృష్టి సారించాలని తెలిపారు. ప్రిన్సిపల్ రోహిణి తదితరులు పాల్గొని ఆరాధ్యను అభినందించారు.

ఆరాధ్యను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రోహిణి

పురుగుల మందు తాగి ఇద్దరు మృతి

మద్యంలో పురుగు మందు కలుపుకుని..

ప్రజాశక్తి-తాడికొండ

మద్యంలో పురుగుల మందు కలుపుకొని యువకుడు ఆత్మహత్యయత్నం చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లామ్ గ్రామానికి చెందిన రఫీ(28) తాపి పని చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం లామ్ క్వారీలో మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, చికిత్స నిమిత్తం జిజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రఫీ మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు.

కడుపులో నొప్పి తాళలేక ..

ప్రజాశక్తి- మేడికొండూరు

కడుపులో నొప్పి తాళలేక పురుగుల మందు సేవించి బలవన్మరణానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మండలంలోని డోకిపర్రు తురకపాలెంకు చెందిన షేక్ ఘన్ సైదా(46) గత కొంత కాలం నుండి కడుపులో నొప్పితో బాధపడుతున్నాడు. ఈ నెల 27వ తారీకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో కడుపులో నొప్పి తాళలేక పురుగుల మందు సేవించి బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానికులు అతనిని గమనించి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఘన్ సైదా మృతి చెందాడు. మృతునికి భార్య నలుగురు పిల్లలు ఉన్నారు. భార్య కతిజాబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

ద్విచక్రవాహనాల చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -అమరావతి

ద్విచక్రవాహనాల చోరీ కేసులో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన మండల పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మండల పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న చౌటుపల్లి శేఖర్‌ను అదుపులోకి తీసుకున్న అమరావతి పోలీసులు విచారణలో శేఖర్ ద్విచక్రవాహనాల దొంగగా నిర్ధారించారు. అతని వద్ద నుంచి 5 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.2.76 లక్షలు ఉంటుందని నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు లు తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు తెనాలి

Succession O.P. 231/2022

మున్నంగి శివమ్మ అండ్ ఇతరులు ...పిటీషనర్స్
మరియు
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫండ్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్/ SBI మ్యూత్చువల్ ఫండ్ విజయవాడ ...రెస్పాండెంట్

పై నెంబరు లో పిటీషనర్లు మున్నంగి పూర్ణారెడ్డి గారి తాలూకు రెస్పాండెంట్ వద్ద వున్న 1,375-824 రిడిమ్డ్స్ యూనిట్స్ విలువ రూ. 3,21,544-38లు పిటీషనర్లు తీసుకొనుటకుగాను, పిటీషనర్ల పేర సక్సెషన్ సర్టిఫికెట్ జారీ చేయవలసిందిగా కోర్టు వారిని కోరుచూ పై పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున పిటీషనర్లకు సక్సెషన్ సర్టిఫికెట్ జారీ చేయుట గురించి ఎవరికైననూ, ఎటువంటి అభ్యంతరము వున్న యెడల ది.23-12-2022 ఉదయం 10-30గం॥లకు పై కోర్టునందు హాజరై అభ్యంతరములు తెలుపవలెనని తెలియజేయడమైనది.
వాయిదా:23-12-2022

S.B.శివ
పిటీషనర్ల తరపు అడ్వకేట్

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

నవంబర్ నెల 25వ తేదీన గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం ఎర్ర గుంట్లపాడు గ్రామ నివాసి పోకల శ్రీనివాసరావు కుమారుడు పోకల సుధీర్ వయసు 27 సంవత్సరాలు సుధీర్ పేరట 15-07-2019 తేదీన తండ్రి శ్రీనివాసరావు ఒక దాఖలు దస్తావేజును వ్రాయించి సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో ఒకట వా పుస్తకం దస్తావేజు నంబర్ 46 02/2019 రూ గా రిజిస్టర్ కాబడిన దాఖలు దస్తావేజు రీత్యా ఎర్రగుంట్లపాడు గ్రామకంఠం డివిజన్ నెంబర్ 79 రూ లో 9వ వార్డు డోర్ నెంబర్ 1-1 04 రూ అసెస్మెంట్ నంబర్ 10 4 రూ గల చదరపు గజాలు 10 9 లు స్థలము అందలి చదరపు అడుగులు 200 లలో నిర్మించి ఉన్న ఆర్ సి సి స్లాబు డాబా ఇల్లు గల ఆస్తి ఒరిజినల్ రిజిస్టర్ డాక్యుమెంట్స్ పోయినవి ఎంత వెతికి నన్ను దొరకలేదు ఫిరంగిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడమైనది దొరికిన వారు అందజేయవలసినదిగా కోరడమైనది

ఇట్లు
పోకల సుధీర్ తండ్రి పోకల శ్రీనివాస రావు
ఎర్రగుంట్ల పాడు గ్రామం,
ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా
సెల్ నంబర్ 9603777579

మహారాజ శ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Os no 153/19

Between:
తోట నాగమల్లేశ్వరి ...వాది
And
జల్ది నిర్మల జ్యోతి ...ప్రతివాది
To,
ప్రతివాది:
జల్ది నిర్మల జ్యోతి, భర్త క్రిష్టోఫర్, R/o D.No. 4-15-122/a, 9th line, భరత్ పేట, అమరావతి రోడ్, గుంటూరు.

పై నెంబరు దావాలో ప్రతి వాది అయిన మీకు పై కోర్టు నుండి అనేక పర్యాయములు మీకు నోటీసు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటిసు నిమిత్తం ది.01-12-2022న వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం గం.10.30.ని.లకు మీరు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ వాదనలు వినిపించవలసి యున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానించగలరని ఇందు మూలంగా మీకు తెలియ పర్చుటమైనది.
వాయిదా తేది:01-12-2022

పి.రామచంద్రారెడ్డి,
నందిగామ **వాది తరపు న్యాయవాది,**
27.11.2022. **నందిగామ.**

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు

O.S. No. 1168/2021

Between:
నేమాని కృష్ణ రాజశేఖర్ వగైరాలు
...వాదులు / ప్లయిన్‌టిఫ్స్
మరియు
పైడా సుబ్రహ్మణ్య జగన్నాధ సత్య ప్రసాద్
...ప్రతివాదులు / డిఫెండెంట్స్

D_3 : పైడా విశ్వనాథ్ కుమార్
S/o. (లేటు) శ్రీరామకృష్ణ మూర్తి
H.No. 1-14-15, శ్రీరామ్ నగర్, కాకినాడ.
D_4 : మారేమల్లా రూప, W/o. అశోక్ కుమార్
D/o. (లేటు) శ్రీరామకృష్ణ మూర్తి
H.No. 3/5, అరుండల్‌పేట, గుంటూరు
D_5 : పైడా సత్తిరాజు, S/o.(లేటు) పైడా నూకరాజు
డో.నెం. 5-193, రవీంద్రనగర్, తూరంగి, కాకినాడ రూరల్

పై నెంబరు దావాలో మీరు 3, 4 మరియు 5వ ప్రతివాదులు అయివున్నారు. మీకు శ్రీ కోర్టు ద్వారా పై నెంబరు దావాలో ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు దావా **ది. 13-12-2022 తేదీనకు** వాయిదా అయి ఉన్నది. కావున పైన తెలిపిన ప్రతివాదులు 3, 4 మరియు 5 వార్లు మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని ఎడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఈ.పి.నెం.51/2018 ఇన్ ఓ.యస్.నెం.255/2012

బిట్వీన్:
Tankasala Srinivasa Rao ...డి.హెచ్.ఆర్
ఎదిరి
Yarlagadda Lalitha Kumari and others ...జె.డి.ఆర్స్

To
JDR1 Yarlagadda Lalitha Kumari,
W/o Srinivasa Rao
JDR2 Yarlagadda Sandeep,
S/o Srinivasa Rao
JDR3 Padamata Bala Bharathi,
W/o Subrahmanyam,
D/o Yarlagadda Srinivasa Rao
All are R/o D.No.14-39-6,Kodali Apartment, Mattambazar, Tenali, Guntur Dt.

పై నెంబరు ఈ.పి లో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు ఆర్డరు 21 రూలు 22 నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది.9-12-2022వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు ఈ.పి.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:9-12-2022

B.Vijaya Kumar,
D.Kiran Mayi,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ నెం. 9440853217

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EA64/2022 in EA25/2016
in EA65/2022 in EA26/2016
ఈ.పి.నెం.84/2014 ఇన్ ఓ.యస్.నెం.35/2009

బిట్వీన్:
Shaik China Sambaiah and others ...పిటీషనర్స్/3rd parties
ఎదిరి
Shaik Khasim Saheb (DHR) and others ...రెస్పాండెంట్స్

To
R3 Shaik Meerabi, W/o Late Chinnabbai,
R4 Shaik Mastan Vali,
S/o Late Chinnabbai,
Both are R/o Angalakuduru Village, Tenali Mandal
R5 Shaik Mastanbi, W/o Yesu Babu,
R6 Shaik Subhanibi, W/o Meeravali,
Both are R/o H.No.191, Masid Road, Payakapuram, Singhnagar, Vijayawada.

పై నెంబరు **EA64/2022 in EA25/2016 in EA65/2022 in EA26/2016** పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది.12-12-2022వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు ఈ.పి.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:12-12-2022

B.Vijaya Kumar,
D.Kiran Mayi,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్స్,
తెనాలి, సెల్ నెం. 9440853217

మహారాజశ్రీ 13వ జిల్లా కోర్టు నరసరావుపేట

ఐ.ఎ. నెం.1278/2014 ఇన్ ఏ.యస్.10/2003

బిట్వీన్
పీటీషనర్స్ పాపాబత్తుని పీటర్ పాల్ మరియు ఇతరులు
వర్సెస్
1) భీమెళ్ల పీటర్ ఆంబ్రోస్ (లేటు)
2) భీమెళ్ల విజయలక్ష్మీ W/O (లేటు)పీటర్ ఆంబ్రోస్, వయస్సు 65సం॥లు, నివాసము డోర్ నెం.14-61-3/4 శ్రీకృష్ణగుడి దగ్గర, మారిస్ పేట, తెనాలి టౌన్, గుంటూరు జిల్లా.
3) భీమెళ్ల రత్నకుమార్ S/O (లేటు) పీటర్ ఆంబ్రోస్ వయస్సు 40 సం॥లు, నివాసము డోర్ నెం. 14-61-3/4 శ్రీకృష్ణగుడి దగ్గర, మారిస్‌పేట, తెనాలిటౌన్, గుంటూరు జిల్లా.
4) భీమెళ్ల కీర్తన D/O పీటర్ ఆంబ్రోస్ వయస్సు 36 సం॥లు శ్రీకృష్ణ గుడి దగ్గర, మారిస్ పేట, తెనాలి టౌన్, గుంటూరు జిల్లా.

పై నెంబరు అప్పీలు దావాను పునరుద్ధరించుటకు గాను దాఖలుచేసిన పిటిషన్‌పై అయిన ఆలస్యము అనుమతించుటకు నోటీసు కొరకు కోర్టువారు 20-12-2022వ తేదీన వాయిదా వేసియున్నారు. మీకు కోర్టుద్వారా పంపిన నోటీసులు మీకు ముట్ట నందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. మీరు పైన పేర్కొనబడిన తేదీ ది.20-12-2022 న ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గానీ మీ అడ్వకేట్ ద్వారా గానీ పిటిషన్‌కు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో కోర్టు వారికి తెలుప వలసినదిగా తెలియ జేయడమైనది. పైన ఉదహరించిన తేదీ మరియు సమయంలోగా మీరు కోర్టు వారి ముందు హాజరు కాని యెడల మీ పరోక్షమైన కోర్టువారు చట్ట ప్రకారము తదుపరి చర్యలు తీసుకొన బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదా తేదీ: 20-12-2022
సమయం: ఉదయం 10:30 ని॥లకు

ఇట్లు
పి.రాజేంద్ర ప్రసాద్
అడ్వకేట్, నరసరావుపేట.

మహారాజశ్రీ 13వ జిల్లా కోర్టు నరసరావుపేట

ఐ.ఎ. నెం.1279/2014 ఇన్ ఏ.యస్.10/2003

బిట్వీన్
పాపాబత్తుని పీటర్ పాల్ మరియు ఇతరులు ... **పిటీషనర్స్**
వర్సెస్
1) భీమెళ్ల పీటర్ ఆంబ్రోస్ (లేటు)
2) భీమెళ్ల విజయలక్ష్మీ W/O (లేటు)పీటర్ ఆంబ్రోస్, వయస్సు 65సం॥లు, నివాసము డోర్ నెం.14-61-3/4 శ్రీకృష్ణ గుడి దగ్గర, మారిస్ పేట, తెనాలి టౌన్, గుంటూరు జిల్లా.
3) భీమెళ్ల రత్నకుమార్ S/O (లేటు) పీటర్ ఆంబ్రోస్ వయస్సు 40 సం॥లు, నివాసము డోర్ నెం. 14-61-3/4 శ్రీకృష్ణగుడి దగ్గర, మారిస్‌పేట, తెనాలిటౌన్, గుంటూరు జిల్లా.
4) భీమెళ్ల కీర్తన D/O (లేటు) పీటర్ ఆంబ్రోస్ వయస్సు 36సం॥లు శ్రీకృష్ణ గుడి దగ్గర, మారిస్‌పేట, తెనాలి టౌన్, గుంటూరు జిల్లా.

పై నెంబరు అప్పీలు దావాను అప్పీలును పునరుద్ధరించుటకు గాను దాఖలు చేసిన పిటిషన్‌కు మీయొక్క నోటీసు కొరకు కోర్టువారు 20-12-2022వ తేదీన వాయిదా వేసియున్నారు. మీకు కోర్టుద్వారా పంపిన నోటీసులు మీకు ముట్ట నందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది. మీరు పైన పేర్కొనబడిన తేదీ ది.20-12-2022 న ఉదయం గం॥ 10:30 ని॥ లకు మీరు స్వయంగా గానీ మీ అడ్వకేట్ ద్వారా గానీ పై పిటిషన్ లో అభ్యంతరములు ఉన్నచో కోర్టు వారికి తెలుప వలసినదిగా తెలియజేయడమైనది. పైన ఉదహరించిన తేదీ మరియు సమయంలోగా మీరు కోర్టు వారి ముందు హాజరు కాని యెడల మీ పరోక్షమైన కోర్టువారు చట్ట ప్రకారము తదుపరి చర్యలు తీసుకొన బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదా తేదీ: 20-12-2022
సమయం: ఉదయం 10:30 ని॥లకు

ఇట్లు
పి. రాజేంద్ర ప్రసాద్
అడ్వకేట్, నరసరావుపేట.

కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయండి

ప్రజాశక్తి-రెంటచింతల

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బండ్ల మహేష్ అన్నారు సోమవారం మండల కేంద్రమైన రెంటచింతలలో సిఐటియు మండల మహాసభలు నిర్వహించారు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలనూ అడ్డుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. అనంతరం మహాసభ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కె.పుష్పలత సిఐటియు మండల కార్యదర్శిగా తిక్క నాగేశ్వరరావు ఉపాధ్యక్షులుగా ఎం ఎం.జ్ఞానోలత ఉపాధ్యక్షులుగా పి.ప్రమీల వెంకటరమణ కోశాధికారిగా అంజమ్మ, మరో 15 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

విలేకరుల సమావేశంలో డాక్టర్లు మహేశ్వరరెడ్డి, రాజమోహన్ రెడ్డి

గీత మల్టీ స్పెషాలిటీ లో అరుదైన ఆపరేషన్

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

స్థానిక గీత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఓ అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించినట్లు ఆసుపత్రి నిర్వహకులు డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి, డాక్టర్ రాజమోహన్‌రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. ముప్పాళ్ళ మండలం చాగంటివారిపాలెంకు చెందిన వద్దురాలు రాములమ్మ గత కొంతకాలంగా తుంటి నొప్పితో బాధపడుతూ అనేక వైద్యశాలలకు వెళ్లిందని, ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్ అని చెప్పడంతో బాధను భరించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో బాధితురాలు తమ వైద్యశాలకు రావడంతో పరీక్షలు నిర్వహించి తుంటి మార్పిడి శాస్త్రచికిత్స చేయాలని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిర్వహిస్తామని చెప్పి ఆమెను ఆసుపత్రిలో చేర్చుకున్నట్లు చెప్పారు. అనంతరం దరఖాస్తు చేసిన 24 గంటల్లోనే అనుమతి రావడంతో పల్నాడు జిల్లాలోనే ఎంతో అరుదైన ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చిన రోగాలలో తుంటి వైద్యం కూడా ఉందన్నారు. ఈ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం తమకు ఎంతో సంతృప్తిని కల్గించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రోగి రాములమ్మ, సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఆసుపత్రి వైద్యులు ఒక్క రూపాయి కూడా తనవద్ద తీసుకోకుండా చక్కని వైద్యం తనకు అందించారంటూ వైద్యులకు కూడా ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో డాక్టర్ గీతా హాసంతి పాల్గొన్నారు.

జిల్లా క్రీడలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జిల్లా క్రీడలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో జిల్లా క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్ మాట్లాడుతూ ఈ నెల 23న తాడికొండలో గల ఎస్.వి.ఎన్ స్కూల్ లో అండర్ -14,అండర్-17 విభాగాలలో సాఫ్ట్ బాల్ విభాగం లో బాలబాలికలకు జిల్లా క్రీడలకు ఎంపికలు జరిగాయని అన్నారు. ఈ పాఠశాల నుండి అండర్ -17 విభాగంలో కె.రాజేష్, సిహెచ్.శిరీషలు ఎంపికయ్యారన్నారు. వారిని వ్యాయామ ఉపాధ్యాయురాలు తిరుమలభాయి, విద్యార్థులు అభినందించారు.

'స్పందన'కు74 ఫిర్యాదులు

ప్రజాశక్తి-నరసరావుపేట

ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీఎస్పీలు

పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వ హించిన స్పందనలో పల్నాడు ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు సత్తెన పల్లి డిఎస్పీ విజయ భాస్కర్‌రెడ్డి, నరసరావుపేట డిఎస్పీ చిన విజయభాస్కర్ రావు అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. 74 ఫిర్యాదులు రాగా అందులో ఆస్తి, కుటుంబ తగాదాలతో పాటు సివిల్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని, సివిల్ కేసులను కోర్టు ద్వారా పరిష్క రించుకోవాలి అర్జీదారులకు సూచించినట్లు పేర్కొన్నారు. ఆయా ఫిర్యాదుల పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలని ఆదేశించారు. డీఎస్పీ జయరాం ప్రసాద్, దిశా డిఎస్పీ రవిచంద్ర పాల్గొన్నారు.

అన్యాయంగా నిర్మాణం కూల్చేశారు..

ఏళ్లతరబడి అనుభవిస్తున్న పోరంబోకు స్థలంలో నిర్మించుకున్న ఇంటిని దౌర్జన్యంగా బిజెపి నాయకులు జెండాలతో వచ్చి అన్యా యంగా నిర్మాణం కూల్చి వేశారని కారంపూడి సత్యసాయిబాబా సెంటర్ ప్రాంతానికి చెందిన కొమెర పిచ్చమ్మ ఫిర్యాదు చేశారు. బిజెపి నాయ కులు శెట్టి హనుమంతరావు, కర్ణ అమర సైదారావులకు చెందిన పోరంబోకు స్థలం తన స్థలం వెనుక సదరు నాయ కులకు చెందిన స్థలం ఉందని తన స్థలా న్ని తక్కువ ధరకు కొనుగోలు చేయాలని చూడగా ఒప్పుకోకపోవడంతో దీనిని కూల్చి వేశారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

కుమార్తెను వేధిస్తున్నారు..

మైనర్ అయిన 9వ తరగతి చదువుతున్న తమ కుమార్తెను గ్రామానికి చెందిన బత్తుల పవన్ కల్యాణ్ వేధిస్తున్నాడని దిశ చట్టం ప్రకారం ఫోక్సో కేసు పెట్టగా 3 నెలలు జైలు జీవితం అనుభవించి మళ్ళీ బయటకు వేధింపులకు పాల్పడుతున్నారని రొంపిచర్ల మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన అంధ దంపతులు అర్జునరావు, నాగమణి దంపతులు ఫిర్యాదు చేశారు.

రాప్తాడు ఎమ్మెల్యే సోదరిపై చర్యలు తీసుకోండి

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయు డుపై, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నరసరావు పేట నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా ఎస్పీకి స్పందనలో ఫిర్యాదు చేశారు. అప్పట్లో ఒక్క మాట వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి చెప్తే చంద్రబాబును లోకేష్‌ను చంపేసే వారమని దుర్మార్గంగా మాట్లాడడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.దుర్మార్గపు ఆలోచన లతో అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తామంటూ ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ స్పందించి ఇటువంటి వ్యాఖ్యలు చేసే వారి నుండి ఆయనకు నష్టం కలుగు తుం దని గ్రహించాలని, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవా లన్నారు.

ఉద్యోగం పేరిట రూ 4 లక్షలకు టోకరా...

నిజాంపట్నం గురుకుల పాఠశాలలో తన కుమారుడు రమేష్‌కు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తమ సమీప బంధువు అచ్చంపేటకు చెందిన సందే పోగుల లక్ష్మణ్‌బాబు, అతని స్నేహితుడు రాజుపాలెం మండలం అంచుల వారి పాలెంకు చెందిన ఆలేటి శ్యామ్ లు 2019లో రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశారని క్రోసూరు మండలం పారుపల్లి గ్రామానికి చెందిన రైతు పారుపల్లి ఆనంద్‌బాబు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. క్రోసూరు పోలీస్ స్టేషన్‌లో ఈ ఏడాది ఫిర్యాదు చేయగా నిందితులు డబ్బులు చెల్లించేందుకు సమయం కావాలని అడిగారని చెప్పారు. గడువు ముగిసినా డబ్బులివ్వడం లేదని పోలీసులకు చెప్తే పట్టించుకోవడం లేదని, న్యాయం చేయాలని వేడుకున్నారు.

మాకు రక్షణ కల్పించండి..

'మేము మేజర్లం. ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నాం. సామాజిక వర్గాలు వేరు కావడంతో ఇంట్లో చెప్పకుండా సోమవారం ఉదయం నరసరావుపేట మండలం రావిపాడు గ్రామ శివాలయంలో పెళ్లి చేసుకున్నాం. మాకు రక్షణ కల్పించండి' అంటూ మాచవరం మండలం మొర్జంపాడుకు చెందిన నవ దంపతులు గుర్రం అజయ్ కుమార్, బొడ్డు గాయత్రి ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఇరు వర్గాల కుటుంబసభ్యులతో తమకు ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

6 సార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు..

పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో పఠాన్ బాజిబాబు, మౌలాలి లకు చెందిన మూడు అంతస్థుల భవనాన్ని కొనుగోలు చేసేందుకు రూ.87. 50 లక్షలకు 2019 లో ఒప్పందం చేసుకొని రూ.22.50 లక్షలు చెల్లించి అగ్రిమెంట్ రాసుకున్నామని, అప్పటి నుండి ఇప్పటి వరకు రిజి స్ట్రేషన్ చేసేందుకు ముందుకు రావడం లేదని షేక్ వహీదా తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించడమా లేదా నగదు తిరిగి వెనక్కి ఇప్పించడమా ఏదోలా న్యాయం చేయాలని ఇప్పటికి పలు మార్లు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోయారు. పైగా తమ సమస్య పరిష్కరించినట్లు మెసేజ్ లు వస్తున్నాయని, తనకు న్యాయం చేయాలని కోరారు.

కొడుకులు కొడుతున్నారు ..

మద్యం సేవించి కొడుకులిద్దరు కలిసి నిత్యం కొడుతున్నారని అమరావతి మండలం కర్లపూడికి చెందిన కె.అచ్యుతరాజు ఫిర్యాదు చేశారు. మొదటి భార్య అనారోగ్యంతో మృతి చెందగా రెండో పెళ్లి చేసు కుంటే ఆమె కూడా మృతి చెందిందని, మొదటి భార్య కుమా రులు నిత్యం మద్యం సేవించి వచ్చి ఉన్న ఇళ్లు వారి పేరిట రాయాలని కొడుతున్నారని, రెండో భార్యకు పుట్టిన కూతురికి అన్యాయం చేయాలని చూస్తున్నారని ఫిర్యాదు చేశారు.

రైతులను ఆదుకోవాలి..

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్ శివశంకర్‌కు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినతి పత్రం అంద జేశారు. తొలుత రైతులతో కలిసి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వద్ద చేరుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఏడాది పంట బీమా చెల్లించలేదని, ఆరు నెలల క్రితం బీమా చెల్లిస్తామని చెప్పి కేవలం 25 శాతమే చెల్లించి మిగిలిన రైతులకు ప్రభుత్వం మొండి చేసి చూపిందని విమర్శించారు. ప్రతి రైతుకు నూరు శాతం పంట బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లాలో రైతన్న వెంటనే ఆదుకోవాలని, స్థిరీకరణ నిధులు కేటాయిం చాలని, వెంటనే పంట బీమా చెల్లించి, నష్టపోయిన పత్తి మిరప రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర జిల్లా తెలుగు రైతు సంఘం నాయకులు ఎం.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబ్జా చేసి.. రేకుల షెడ్డు వేశారు

ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండలంలోని చాగంటివారిపాలెంలో ప్రభుత్వం రజకకాలనీ అవస రాలకు కేటాయించిన భూమిని కాలనీకి చెందిన నీలం సుబ్బారావు కబ్జా చేసి రేకుల షెడ్డు నిర్మించి రెవెన్యూ పట్టా పొందేందుకు ప్రయత్నం చేస్తున్నాడనీ అదే కాలనీకి చెందిన తొరటి అమరలింగేశ్వరరావు సోమవారం తహశీల్దార్ భవానీ శంకర్ కు స్పందనలో ఫిర్యాదు చేశారు. కాలనీకి ప్రభుత్వం 1980-81 లో ఒక్కొక్క కుటుంబానికి 5 సెంట్ల చొప్పున 50 కుటుంబాలకు స్థలాలు కేటా యించిందని, అదేవిధంగా కొంత ఖాళీ స్థలమును కమ్యూనిటీ అవసరాలకు కేటా యిస్తే ఆ భూమిని సుబ్బారావు కబ్జా చేసి పట్టా పొందేందుకు ప్రయత్నం చేస్తు న్నట్లు తెలిపారు. ఈ మేరకు తహశీల్దార్ విచారణ జరిపాలని కోరారు.

రైతులకు నష్టపరిహారం ప్రకటించాలి



ప్రజాశక్తి-క్రోసూరు

ఈ ఏడాది 2022-23 ఖరీఫ్‌లో సుమారు 35 మంది రైతులకు క్రోసూరులో సొసైటీ నందు అన్నపూర్ణ సీడ్స్ కంపెనీ వారి నంద్యాల బిపిటి 5204 వరి విత్తనాల సాగు చేసి నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో క్రోసూరు తహశీల్దారుకు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు ఆవుల ఆంజనేయులు మాట్లాడుతూ కల్తీ విత్తనాలతో రైతులకు జరిగిన నష్టాన్ని విత్తనాలు సప్లై చేసిన సొసైటీ వారికి, ఇటు ప్రభుత్వ అధికారులకు తెలియజేసిన నేపథ్యంలో సైంటిస్టులు వచ్చి పరిశీలించి 20 రోజులు కావస్తున్నప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదన్నారు. వెంటనే పంట నష్టపరిహారాన్ని చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, టి.ముసలారెడ్డి,కె.పాములు,కె.పఠాన్‌బాబు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ఫ్లెక్సీలు తొలగించండి

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి మెయిన్ బజార్‌లో పంచాయతి డివైడర్లు వెంట, విద్యుత్తు స్తంభాలకు ప్లాస్టిక్ ఫ్లెక్సీలు తొలగించాలని సిపిఎం అమరావతి మండల కార్యదర్శి బి.సూరిబాబు విజ్ఞప్తి చేశారు. స్పందనలో వినతిపత్రం సమర్పించారు. చారిత్రిక ప్రాధాన్యత కలిగిన అమరావతిలో ప్రపంచ వ్యాపితంగా యాత్రికులు వస్తుంటారు. అయితే అమరావతి పంచాయతి పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలకు నెలలు తెరబడి వివిధ రాజకీయ పార్టీల ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నెలల తరబడి ఉంటున్నాయి. ఫ్లెక్సీలు నెలల తరబడి ఉండటం వలన కటౌట్లు గాలికి విరిగి వచ్చే వాహనదారులకు ప్రజల పైన విరిగిపడి ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యుత్ స్తంభాలకు కరెంటు తీగలు ఉండటంవల్ల స్తంభాల కింద భాగంలో స్టార్ట్ అయ్యి నిప్పురవ్వలు వస్తున్నాయి. ఆ సమయాల్లో ప్రజల ఆందోళనకు గురవుతున్నారు. పంచాయతీ ఈవో కి ఫిర్యాదు చేసిన ఇప్పటి తొల గించలేదు. వెంటనే ఫ్లెక్సీలు తొలగించాలని వినతి. వివిధ వేడుకలు సం దర్భంగా కటౌట్లు కట్టుకున్న వ్యక్తులపైన పంచాయతీ వారు కాలపరిమితిని విధించాలని కాల పరిమిత లోపు సంబంధిత కటౌట్లు కట్టిన వ్యక్తులు తొల గించక పోతే పంచాయతి అధికారులు తగు చర్యలు తీసుకొని ఫ్లెక్సీలు, కటౌట్లు తొలగించాలని వినతిపత్రంలో కోరారు.

రైఫిల్ షూటింగ్‌లో కెఎల్‌యుకి 4 స్వర్ణాలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రైఫిల్ షూటింగ్‌లో కెఎల్‌యు విద్యార్థి ముఖేష్ జాతీయ స్థాయి రికార్డులను నెలకొల్పి నాలుగు స్వర్ణాలు కైశం చేసుకున్నాడు. కెఎల్ విశ్వవిద్యాలయం క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె హరికిషోర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో సిఎస్ ఐటి మొదటి సంవత్సరం చదువుతున్న ముఖేష్ 65వ జాతీయ రైఫిల్ అసోసియేషన్ అధ్వర్యంలో ఈ నెల 20 నుండి వచ్చే నెల 12వరకు మధ్యప్రదేశ్ భోపాల్‌లో జరుగుతున్న రైఫిల్ రైఫిల్ షూటింగ్‌లో జాతీయ రైఫిల్ చాంపియన్ షిఫ్ స్టాండర్డ్ ఫిస్టల్ విభాగంలో ఎన్.ముఖేష్ 25 మీటర్ల లక్ష్యాన్ని చేధించి బంగారు పతకాలను సొంతం చేసుకున్నట్లు తెలిపారు. అయితే ఈ పోటీలు వచ్చే నెల 12 వరకు జరుగుతాయని, వాటిలో కూడా ఇంకా ముఖేష్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా కెఎల్.విశ్వ విద్యాలయం యాజమాన్యం, వైస్. చాన్సలర్ డాక్టర్. జి.పార్ధ సారధివర్మ, ఫ్రొఫెసర్, వైస్ చాన్సలర్ డాక్టర్.ఎన్. వెంకటరామ్, రిజిస్ట్రార్ ఎ.జగ దీష్, తదితరులు ముఖేష్‌కు అభినందనలు తెలిపారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య, సిబ్బంది

కళ్లం కాలేజిలో ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

కళ్లం కాలేజిలో ఆజాదికా అమృత మహోత్సవంలో భాగంగా విద్యార్థులకు, అధ్యాపకులకు ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును గుంటూరు కొనాక్ డయాగ్నస్టిక్ ఇన్‌ఛార్జి కె.రామాంజనేయులు, సిబ్బంది ఆధ్వర్యంలో బిపి, షుగర్, థైరాయిడ్, బిఎంఐ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలతో పాటు, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ దోరశిల శ్రీనివాసులురెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పిఎల్.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన కుమార్డు లోకేష్‌పై రాప్తాడు వైసిపి నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. సోమవరం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు చేసే తాటాకు చప్పుడులకు, బెదిరింపులకు భయపడే వారెవ్వరూ టిడిపి లో లేరన్నారు.నారా లోకేష్ పాదయాత్రకు సిద్ధమవుతున్న తరుణంలో...మా మొదటి టార్గెట్ నారా లోకేష్ అని చంద్రశేఖర్ రెడ్డి చెప్పడం చూస్తుంటే అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. చందు వ్యాఖ్యలను పోలీసులు సీరియస్ గా పరిగణించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఒక్కసారి చార్జ్ చేసుకుంటే వంద కిలోమీటర్ల ప్రయాణం

విద్యుత్ వాహనాల స్టాల్‌ను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

నూతన, పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ గుంటూరు వారు కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్‌తో నడిచే స్కూటర్ల స్టాల్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జెసి రాజకుమారితో కలిసి పరిశీలించారు. విద్యుత్‌తో నడిచే వాహనాల వల్ల కాలుష్య ప్రభావం ఉండదని, పెట్రోల్ ఖర్చు కంటే వీటి వినియోగం స్వల్పంగా ఉంటుందని జిల్లా మేనేజర్ కృష్ణారెడ్డి కలెక్టర్‌కు వివరించారు. ఒక్కసారి బ్యాటరీ చార్జ్ చేసుకుంటే వంద కిలోమీటర్ల వరకు నడపవచ్చని తెలిపారు. ఉద్యోగులకు నెల వాయిదాలలో తక్కువ మొత్తంతో అందివ్వడం జరుగుతుందని, ఇందుకుగాను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోర్టల్‌లో వివరాలు పొందుపరిస్తే సరిపోతుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిఆర్ఓ కే.చంద్ర శేఖర రావు, పీడీ డిఆర్డీఏ హరిహరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి

వికలాంగులకు వీల్‌చైర్లు, సదరం సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-గుంటూరు

కండరాల జబ్బుతో నడవలేని పరిస్థితిలో ఉన్న గోరంట్ల గ్రామానికి చెందిన పెరం జయకష్ణ(11), పెరం సాయిరామ్ (9)లకు వీల్ చైర్లు, సదరం సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పెన్షన్ మంజురుకు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరిహరనాథ్ ను ఆదేశించారు. తల్లి పేరు మీద రేషన్ కార్డు జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. దామర్లపల్లి లే అవుట్ లో ఇచ్చిన ఇంటి స్థలంలో 3 వ ఆప్షన్ క్రింద వెంటనే ఇల్లు కట్టించి ఇవ్వాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డా. సుమయఖాన్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రత్నాకర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ సువార్త, జయకృష్ణ, సాయిరామ్ తల్లిదండ్రులు హరి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి - పెదనందిపాడు

మాట్లాడుతున్న పాశం రామారావు

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. సోమవారం పెదనందిపాడు, కాకుమా ను మండలాల సిపిఎం విస్తృత సమావేశం నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు అధ్యక్షతన పెదనందిపాడు విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగింది. పాశం రామారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. మరోవైపు పేదలకు చేతినిండా ఉపాధి లేదని చెప్పారు. విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం సరికాదన్నారు. బాబ్రీ మసీదును ధ్వంసం చేసి డిసెంబర్ 6 నాటికి 30 సంవత్సరాలు నిండుతున్న విషయం గుర్తు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు, పోలవరానికి నిధులు వంటి హామీలు అమలు చేయడం లేదన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వరి నూర్పుళ్ళు మొదలు పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. 75 కేజీల వరి మద్దతు రేటు రూ.1470 ప్రభుత్వం ప్రకటించిందని, కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల రైతులు రూ.1300 అమ్ముకుంటున్నారని తెలిపారు. అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పండిన కొద్దిపాటి పంట నైనా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కాకు మాను నాగేశ్వరరావు, మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, కొత్త శివ నాగేశ్వరరావు, నరిశెట్టి ఆచారి, జంపని రామారావు, చుక్క యానాదులు, బండి శంకర్రావు, పసుపులేటి శేషగిరిరావు, డి జయశంకర్, మద్దూరి రమణ, పోపూరి సుధీర్, డి భువనేశ్వరి, కె వెంకటశివరావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న బండి శ్రీనివాసరావు

ఎపిఎన్‌జిఒ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

- అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీనివాసరావు, సతీష్‌కుమార్ తిరిగి ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు, ఇతర కార్యవర్గ సభ్యుల స్థానాలకు సోమవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఎస్.సతీష్‌కుమార్ తిరిగి ఎన్నికయ్యారు. అలాగే సహాధ్యక్షులుగా సిహెచ్.రాంబాబు, ఉపాధ్యక్షులుగా ఎస్.వెంకటరెడ్డి, ఎస్.రాజశేఖర్, పివిఎస్ఎస్ నాగేశ్వరరావు, జి.జితేంద్ర, డిడి నాయక్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎం.ఎన్.మూర్తి, జాయింట్ సెక్రెటరీగా ఎ.శ్యామ్‌సుందర్, మహిళా జాయింట్ సెక్రెటరీగా కె.శివజ్యోతి, ట్రెజరర్‌గా ఎల్.శ్రీధర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎపిఎన్‌జిఒ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రభుత్వ సలహాదారు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. నూతన కార్యవర్గాన్ని అభినంది ంచారు. ఎన్నికల అధికారిగా ఎపిఎన్‌జిఒ తూర్పు కృష్ణా అధ్యక్షులు ఉల్లి కృష్ణ, సహాయ ఎన్నికల అధికారిగా తూర్పు కృష్ణా సెక్రెటరీ వెంకటేశ్వరరావు, పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు వ్యవహరించారు. తొలుత ఎపిఎన్‌జిఒ నాయకులు స్థానిక ఇరిగేషన్ కార్యాలయ ప్రాంగణం నుండి ఎన్‌జిఒ భవన్ వరకూ భారీ ర్యాలీగా చేరుకొని నామినేషన్లు వేశారు.కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌పిఎస్ సూరి, సిహెచ్.కళ్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మైనార్టీ నాయకులు అరెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

నర్సాపురంలో జరిగిన సిఎం జగన్మోహన్‌రెడ్డి సభకు ముస్లిం మహిళలను బురకా తీసి రావాలని భద్రతా సిబ్బంది వ్యవహరించిన తీరుకు నిరసనగా టిడిపి మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టిన నాయకుల్ని పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. గుంటూరు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు షేక్.అబ్దుల్ గని, గుంటూరు ఈస్ట్ మైనార్టీ సల్ అధ్యక్షులు జమీర్, నాయకులు ఫిరోజ్ సహా మొత్తం 6గురిని పోలీసులు అదుపులోకి తీసుకొని, నగరంపాలెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం కొద్దిసేపటి తర్వాత వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలియజేసి, వినతిపత్రం ఇవ్వటాన్ని కూడా ప్రభుత్వం అడ్డుకోవటం అప్రజాస్వామ్యానికి నిదర్శమని పేర్కొన్నారు.

షేక్ షాహిన్‌కు బంగారు పతకం

పీజీలో 93 శాతం మార్కులతో టాపర్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని కొత్తపేట సచివాలయంలో వెల్ఫేర్ సెక్రెటరీగా పని చేసే షేక్ షాహిన్‌కు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యా పురస్కారం (గోల్డ్ మెడల్) లభించింది. మూడు జిల్లాల పరిధిలో పీజీ కోర్సులో 93 శాతం మార్కులతో టాపర్ గా నిలిచిన ఆమెను గోల్డ్ మెడల్‌కు ఎంపిక చేశారు. రిటైర్డ్ ఆడిషినల్ డిజిపి కూచిపూడి బాబూరావు, కమిషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ దయాసాగర్ గుంటూరు ఏసీ కళాశాలలో సోమవారం గోల్డ్ మేడల్‌తో పాటు రూ.20 వేలు నగదు, ట్యాబ్, జిల్లా కలెక్టర్ పంపిన ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అవార్డు అందుకున్న షాహిన్‌కు కార్పొరేషన్ అధికారులు సచివాలయ ఉద్యోగులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోలు

కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శివకుమార్

ప్రజాశక్తి-కొల్లిపర

ప్రభుత్వము రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని శాసనసభ్యులు శివకుమార్ అన్నారు. సోమవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సాధారణ రకం ధాన్యాన్ని క్వింటాళ్లు రూ. 2040 ధరకు గ్రేడ్ (ఏ) రకం ధాన్యాన్ని క్వింటాళ్లు రూ.2060 ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కూలి గోతాల ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని ఆయన తెలిపారు. కావున రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, జీడీసీఎంఎస్ మేనేజర్ జి ఎం హరి గోపాల్, సివిల్ సప్లై అధికారి ఎం లక్ష్మి, వ్యవసాయ అధికారి కే వెంకట్రావు, తాసిల్దార్ నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవ యోధుడు పూలే

ప్రజాశక్తి- విలేకరుల యంత్రాంగం

పల్నాడు జిల్లాలో పలు చోట్ల మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. సామాజిక విప్లవ యోధుడు అని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు కొనియాడారు. స్థానిక వైసిపి కార్యాలయంలో పూలే 132 వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి వ్యవస్థలో నెలకొని ఉన్న సామాజిక, రాజకీయ అసమానతలపై పూలే రాజీలేని పోరాటం చేశారన్నారు. చిలకలూరిపేటలోని తహశీల్దారు కార్యాలయంలో పూలే చిత్రపటానికి తహశీల్దార్ జి.సుజాత నివాళులర్పించారు. చిలకలూరిపేట, బెల్లంకొండలలోని వైసిపి పార్టీ కార్యాలయాల్లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిలకలూరిపేటలో భారీ ర్యాలీగా బయలు దేరి గడియారస్థంభం సెంటర్ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిలకలూరిపేటలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, నరస రావు పేటలోని టిడిపి కార్యాలయంలో, అమ రావతిలోని పాత లారీ ఆఫీస్ వద్ద కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో, మాచర్లలో బిసి సంఘం ఆధ్వ ర్యంలో పూలేకు నివాళులర్పించారు.

పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి

కూరగాయల మార్కెట్ వద్ద ప్రదర్శననిర్వహిస్తున్న కళాజాత బృందం

ఎయిడ్స్ పై అవగాహనా ప్రదర్శనలు

ప్రజాశక్తి-సత్తెనపల్లిటౌన్

ఏపి ఎయిడ్స్ నీయంత్రణ సంస్థ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణశాఖ నిర్వహణలో హాండ్స్ అప్ కాంపోషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో ఎయిడ్స్ , హెచ్. ఐ.వి , టీబీ , కుష్ఠ తదితర వ్యాధుల పై కళాజాత బృందం ప్రదర్శనలు , పాటలతో అవగాహన కల్పించారు. బృందం సభ్యులు మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై ఎవరూ వివక్ష చూప కూడదన్నారు.

కవి కరీముల్లాకు ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి-వినుకొండ

పట్టణానికి చెందిన ప్రసిద్ధ కవి కరీముల్లాకు ఒంగోలులో ప్రతిష్టాత్మకమైన కళామిత్ర ప్రతిభా పురస్కారం అంద జేశారు. కార్యక్రమంలో పద్మశ్రీ కొలకలూరి ఇనాక్,జివి.పూర్ణచంద్,భూసురపల్లి వెంకటేశ్వర్లు,కళామిత్ర మండలి వ్యవస్థాపకులు నూనె అంకమరావు,తేళ్ల అరుణ తదితరులు పాల్గొన్నారు. అబాబీలు అనే కొత్త కవితా ప్రక్రియను సృష్టించి కరీముల్లా తెలుగు సాహిత్యంలో గొప్ప భూమికను నిర్వహించిన కవి అని వక్తలు ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు కవులు కళాకారులు కరీముల్లాను అభినందనలు తెలిపారు.

ఎడ్జ్ డిటెక్టర్ వాహనంతో కళాశాల విద్యార్థులు

ఎడ్జ్ డిటెక్టర్ యంత్రాన్ని కనుగొన్న డిప్లొమా విద్యార్థులు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విద్యార్థులు ఎడ్జ్ డిటెక్టివ్ యంత్రాన్ని కనుగొన్నట్టు ఆ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం జున్నా శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఎడ్జ్ డిటెక్టివ్ యంత్రం అయ్యార్ సెన్సార్ తో తయారు చేసిందన్నారు. ఐ ఆర్ సెన్సార్ ను వాహనాలకు అమర్చితే ప్రమా దాల నుండి కాపాడుకోవచ్చు అన్నారు. ఏదైనా వాహనం రోడ్డు మార్గంలో ఎడ్జ్ దాటిన లేదా మూల మలుపుల వద్ద ఈ సెన్సార్ వాహనాలకు రక్షణగా ఉంటుందన్నారు. ఐఆర్ సెన్సార్లు తమ కళాశాల విద్యార్థులు కనుగొనటం సంతోషకరమన్నారు. ఇలా మరిన్ని పరికరాలను కనుగొనేందుకు విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తామన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డి డీన్ సందీప్ రెడ్డి హెచ్ ఓ డి సీతారామిరెడ్డి కాసిం పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌కు మంత్రి అంబటికి వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ముప్పై ఏళ్ల నుండి నివాసం ఉంటున్నామని, గతంలో డికె పట్టాలు ఇచ్చారని, తమ పిల్లల ఉన్నత చదు వుల నిమిత్తం ఎడ్యుకేషన్ లోను కోసం బ్యాంకుకు వెళితే రిజిస్ట్రేషన్ ఉంటేనే రుణం ఇస్తామని చెబుతున్నారని మంత్రి అంబటి రాంబాబుకు కాందిశీకులు విజ్ఞప్తి చేశారు. తమకు రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించాలని కోరారు. రిజిస్ట్రేషన్ కు సంబంధించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడతానని వారికి హామీ ఇచ్చారు సత్తెనపల్లి మండలం వెన్నాదేవి, వావిలాలనగరులో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. వావిలాలనగర్‌లో తమిళులు స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెన్నాదేవిలో జరిగిన 'గడపగడపకు'లో కంకణాలపల్లి సర్పంచ్ చెరుకూరి వన్నూరు లేకుండానే కార్యక్రమం నిర్వహించారు. తనను పనిచేయకుండా వైసిపి నాయకులు అడ్డు పడుతున్నారని ఏ పనులు కావటం లేదని సర్పంచ్ వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

పతాక దినోత్సవానికి సన్నద్ధం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారత సైనిక దళాలు చేస్తున్న సాహసం, త్యాగాల ఫలితంగా ప్రజలంతా సంతోషముతో జీవిస్తున్నారని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ స్పందన హాల్‌లో భారత సాయుధ దళాల పతాక దినోత్సవం డిసెంబరు 7 న నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ మేరకు సైనిక బోర్డు చైర్మన్ హోదా లో స్టిక్కర్స్, కార్ ఫ్లాగ్స్ ను జిల్లా అధికారుల సమక్షంలో విడుదల చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీర జవానుల కుటుంబాలకు అండగా ఉందామని అన్నారు. అమరవీరుల కుటుంబాల సహాయార్థం వీటిని ప్రతి ఒక్కరూ స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా సైనిక సంక్షేమ శాఖాధికారిణి గుణ శీలా తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పేర్ని కృష్ణమోహన్ పురస్కారం

ప్రజాశక్తి- చిలకలూరిపేట

స్థానిక దంత వైద్య నిపుణులు డాక్టర్ పేర్ని కృష్ణమోహన్ కు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఓరల్ హెల్త్ యాక్టివిటీస్ పురస్కారాన్ని విశాఖపట్నంలో ఆదివారం జరిగిన ఏపీ స్టేట్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సదస్సులో అందజేశారు. స్థానిక అమ్మ దంత వైద్యశాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని ఆయన చెప్పారు. ఈ పుష్కారాన్ని రాష్ట్ర శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ గోరంట్ల సతీష్ డాక్టర్ కె. అజయ్ బెనర్జీ ప్రదానం చేసినట్లు చెప్పారు. గత ఇరవై రెండేళ్లుగా బాల దంత సురక్ష కార్యక్రమంలో భాగంగా రెండు వేలకు పైగా ఉచిత శిబిరాలను నిర్వహించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడంతో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రశంసించారన్నారు. అంతే కాకుండా పొగాకు ఉత్పత్తుల ప్రమాదాలను తర్వాత వచ్చే క్యాన్సర్ వ్యాధి తీవ్రతపై కూడా వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా ప్రచారం చేయాలని వారు కోరినట్లు ఆయన చెప్పారు. సందర్భంగా కృష్ణమోహన్‌ను అభినందించిన వారిలో పలువురు డాక్టర్లు, డాక్టర్ బిట్రా శ్రీధర్, దంత కళాశాల వ్యవస్థాపకులు లింగమనేని కృష్ణ ప్రసాద్, శిశు వైద్య నిపుణులు డాక్టర్ సాయి శంకర్, డాక్టర్ కపిలవాయి కృష్ణ కిషోర్, డాక్టర్ బొల్లా నగేష్, డాక్టర్ కె.శ్రీమన్నారాయణ, డాక్టర్ సిహెచ్ చంద్ర కిషోర్‌రెడ్డి, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ధనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరెక్టర్ పేరు నారాయణ తదితరులు ఉన్నారు.

1 నుండి ఎస్.ఐ, కానిస్టేబుల్ తరగతులు ప్రారంభం

శ్రీ హరిణి అకాడమీ డైరెక్టర్ కె.నరేంద్ర

ప్రజాశక్తి- నరసరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన ఎస్.ఐ,కానిస్టేబుల్ ఉద్యోగాలకు సంబంధించి వచ్చే నెల 1 నుండి పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట అరండల్ పేట అన్నపూర్ణమ్మ హాస్పిటల్ ఎదురు లైను లో గల శ్రీ హరిణి అకాడమీలో తరగతులు ప్రారంభించనున్నట్లు అకాడమీ డైరెక్టర్ కంచర్ల నరేంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంతో మందిని ఎస్.ఐ కానిస్టేబుల్ లుగా తీర్చి దిద్దిన అనుభవం కలిగిన ప్రముఖ ఫ్యాకల్టీలచే తరగతులు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. పల్నాడు జిల్లాతో పాటు పరిసర జిల్లాలకు చెందిన ఎస్.ఐ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 9000413636, 6281285787, 7729015851 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

న్యాయవాది పంగులూరికి సతీ వియోగం

ప్రజాశక్తి- నరసరావుపేట

ప్రముఖ న్యాయవాది, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కోర్టు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంగులూరి ఆంజనేయులు చౌదరి సతీమణి సజన (69) సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె గత కొద్ది కాలంగా అనారోగ్యంతో పట్టణంలోని ప్రయివేటు హాస్పి టల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. పట్టణానికి చెందిన న్యాయవాదులు రాజకీయవేత్తలు పట్టణ ప్రముఖులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆంజనేయులుకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె అంత్యక్రియలు సోమవారం సాయంత్రం నిర్వహించారు.

హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి

ప్రజాశక్తి- వినుకొండ

మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్,వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఏ.తౌషిద్ హుస్సేన్ న్యాయవాదులతో కలసి సాం ఘిక సంక్షేమ బాలుర వసతి గృహంను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.న్యాయమూర్తి హాస్టల్‌ను, పరిశీలించి స్లాబ్ నుంచి పెచ్చులు ఉడి పడటాన్ని గమనించిన ఆయన, సంబంధిత శాఖల వారు తగు చర్యలు తీసుకునేలా చూస్తానన్నారు. అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అరే సామ్రాజ్యం అధ్యక్షత వహించారు

నాలుగు వాహనాల వేలం

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయం ఆవరణలో వాహనాల వేలంను సెబ్ ఎస్సై వీరవల్లి సైమన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. 11 ద్విచక్ర వాహనాలు,3 ఆటోలను వేలంలో ఉంచగా మూడు ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో ను వేలంపాట దారులు దక్కించుకున్నట్లు ఎస్సై తెలిపారు. మిగిలిన వాహనాలు తుప్పు పట్టి సక్రమంగా లేకపోవడంతో పాటు ఆ వాహనాలకు ఎక్కువ ధర నిర్ణయించడంతో వేలంపాటదారులు ఆసక్తి చూపలేదు.

బాలల హక్కులపై రాజ్యాంగ ప్రవేశిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

డిబిఆర్సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల హక్కుల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక అవిష్కరణను సోమవారం ఎంఇవో ఒంగోలు రాజు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇవో ఒంగోలు రాజు మాట్లాడుతూ బాల బాలికలకు కలలు గనే హక్కు ,భయపడకుండా జీవించే హక్కు,సంతోషంగా జీవించే హక్కు, నచ్చిన దానిని ఎంపిక చేసుకునే హక్కు, భావాలను తెలియజేసే హక్కు కలిగి ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎపిఎమ్ బాల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి డిగ్రీ కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-నరసరావుపేట

స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన కళాశాల భవన ప్రారంభోత్సవం, ఫ్రెషర్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులు గా నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మాజీ ఎమ్మెల్యే, సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, సిజిజిబి బ్యాంక్ చైర్మన్ తలశిల కామేశ్వరరావు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యా బోధన ప్రశాంత వాతావరణంలో తమ కళాశాల భవనాలు సముదాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. నూతన భవనంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో కళాశాల విద్యార్థులు డాన్సులు వివిధ నత్యాలు చేశారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

అణిచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి, స్త్రీ విద్యకు ప్రాధాన్యత కల్పించిన మహానుభావుడు జ్యోతిబాపూలె అని, అయన జీవితం ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పూలే 132వ వర్థంతిని పురస్కరించుకొని స్థానిక హిందూ కాలేజి వద్ద ఉన్న పూలే విగ్రహానికి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తంతో కలసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూధన రావు, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దుర్గాభవాని, తహాశీల్దార్ సాంబశివరావు పాల్గొన్నారు.

డొక్కా మాణిక్య వరప్రసాద్ నివాళి..మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మార్కెట్ సెంటర్‌లోని పూలే విగ్రహానికి ఎమ్మెల్సీ, వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులు నివాళు లర్పించారు. బిసిల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, డిప్యూటీ మేయర్ షేక్ షజీల, వైసీపీ నాయకులు దాసరి జాన్ బాబు, ముప్పన వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో..**స్థానిక చుట్టుగుంట సెంటర్లోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో పూలే చిత్ర పట్టానికి నివాళలు అర్పించారు. పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని హనుమంతరావు అన్నారు. సంఘం రాష్ట్ర ట్రెజరర్ కన్నా మాస్టర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, దాసరి శివకుమార్, యం.ఈశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.**బీమ్‌సేన్ నాయకులు నివాళి..** స్థానిక మార్కెట్ సెంటర్‌లోని పూలే విగ్రహానికి బీమ్ భారత్ నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో బీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్, రాష్ట్ర నాయకులు దొడ్డ ప్రసాద్, పూలే అంబేద్కర్ జాషువా లిటరేచర్ బి.విల్సన్, భీమ్ సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం, సముద్రాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **విద్యుత్ భవన్‌లో..** స్థానిక పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి జిల్లా పర్యవేక్షక ఇంజినీరు మురళీకృష్ణ యాదవ్, అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శ్రీనివాసరెడ్డి, రమేష్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రామిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హుస్సేన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.**ఏఎన్‌యు :** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ పూల మాలతో మహాత్మా జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించినారు. మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఆచార్య త్రిమూర్తి రావు, విద్యార్థిని విద్యార్థులు పూలే కు ఘనంగా నివాళులు అర్పించినారు.**గుంటూరు జిల్లా ప్రతినిధి:** మహాత్మ జ్యోతిరావు పూలే గారి 132 వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపాలిటీ బంగ్లా దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్ పూమాలలు వేసి నివాళు లర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు , దళిత ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ గంటా ప్రభుదాసు, బీసీ నాయకులు కొండల రావు బహుజన ప్రజా చైతన్య వేదిక పార్లమెంట్ కన్వీనర్ పాశం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **తాడేపల్లి :** తాడేపల్లి టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి జరిగింది. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ అంటరానితనాన్ని రూపుమాపేందుకు ఆయన కృషిచేశారని కొనియాడారు. మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్ధేశ్యంతో పాఠశాల స్థాపించి, భార్యను చదివించి మహిళల అభ్యున్నతికి పాటుపడ్డారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర అధికారి ప్రతినిధి డి.సుందరరావుయాదవ్, బి.రామకృష్ణారావు, బి.రామారావు, ఎం.గోపాలరావు, కెటివి.ప్రసాద్, పాల్గొన్నారు. **తాడేపల్లి రూరల్ :** ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలోని మండల టిడిపి కార్యాలయం లో జ్యోతిరావు పూలే వర్ధంతి జరిగింది తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొల్లి శేషు, గొర్ల వేణు గోపాలరెడ్డి, ఎ.శ్రీనివాసరావు, జె.రత్తయ్య, కె. రంగారావు, కే మహేశ్వర రావు,కె. కోటేశ్వర రావు, ఎస్ కే. నాగుర్ వలి, తదితరులు పాల్గొన్నారు. **దుగ్గిరాల:** జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని ఎంపిపి దానబోయిన సంతోష రూపవాణి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.డి,వెంకటేశ్వరరావు, జి.గంగాధర్, జె. లోకేష్ , ఆళ్ల మహేష్, ఎన్. వీరయ్య, ఎన్. కోటేశ్వరరావు,ఎ. ధనుంజయ, కె.అంకమయ్య, గంగరాజు ,గోపాలరావు , సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.**మంగళగిరి:**నగరంలోని ఆటోనగర్‌లో గల ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కార్యాలయంలో సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిరంజీవి మాట్లాడుతూ కుల వివక్షతకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. వైసిపి మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.**టిడిపి ఆధ్వర్యంలో..** మంగళగిరి నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, టి జానకి దేవి, దామర్ల రాజు, షేక్ రియాజ్, షేక్ సుభాని పాల్గొన్నారు. **తెనాలిరూరల్:**స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో జ్యోతిరావ్ పూలే వర్ధంతి సభను మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుతు ఆయన చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు.

గుంటూరులో నివాళులర్పిస్తున్న కలెక్టర్, డొక్కా మాణిక్య వరప్రసాద్,

ఎఎన్‌యులో నివాళులర్పిస్తున్న వీసీ రాజశేఖర్, తదితరులు

నివాళులర్పిస్తున్న విద్యుత్ ఎస్‌ఈ తదితరులు

గుంటూరులో నివాళులర్పిస్తున్న బిసి సంఘం నాయకులు

తాడేపల్లి

తాడేపల్లిరూరల్ కుంచనపల్లి

సబ్ కలెక్టర్‌కు పిరిస్థితిని వివరిస్తున్న సర్పంచ్ జానకీదేవి

భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-తెనాలి

మా గ్రామంలో వందల ఏళ్లుగా ప్రజలు పూజించే వసంత, ఇంద్రుల దేవతలు, అంకమ్మ భావిని ఆక్రమించి గోడకూడా కట్టేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గొడవర్రు గ్రామసర్పంచ్ బీరం జానకీదేవి సబ్ కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో 11 అర్జీలు దాఖలయ్యాయి. వీటిలో 22 ఎ డిలీషన్‌కు సంబందించి 2, ఆక్రమణకు సంబందించి ఒకటి, పోలీసు శాఖకు సంబందించి నాలుగు, సివిల్ సప్లైస్ ఒకటి, పాఠశాల విద్యాశాఖకు సంబందించి ఒకటి, డ్రెయినేజ్ సమస్యపై ఒకటి ఉన్నాయి. ముఖ్యంగా గొడవర్రు గ్రామానికి సంబందించి దీర్ఘకాలికంగా భక్తులు పూజించే దేవతల భూమి, భావి ఆక్రమించి, గోడకట్టడం ఇబ్బంది కరంగా ఉందని, గ్రామంలో మత సంబందమైన అల్లర్లకు దారి తీసే ప్రమాదం ఉందని సర్పంచ్ వివరించారు. స్పందనలో వచ్చిన అర్జీలను పరిశీలించి, పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ చెప్పారు. స్పందనలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రసాదరావును సత్కరిస్తున్న బుర్రా సాయిమాధవ్ తదితరులు

కళాకారుడు ప్రసాదరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో సోమవారం ఎన్టీఆర్ నటించిన అడవిరాముడు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే కళాకారుల సత్కారాల పండుగలో భాగంగా పట్టణానికి చెందిన సీనియర్ రంగస్థల కళాకారుడు ఎస్‌విఎస్ఆర్‌వి ప్రసాదరావును సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో బుల్లా రమేష్, చుక్కపల్లి వెంకటేశ్వరరావు, గాలి భరత్, కొర్రపాటి మురళి, నందివెలుగు బాబి, పెమ్మసాని పోతురాజు, షేక్ జానిభాషా, ఏ. మల్లేశ్వరరావు, డి.భవాని పాల్గొన్నారు.

తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలని ఫిర్యాదు

ప్రజాశక్తి - తాడేపల్లి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ధర్మవరం ఎమ్మెల్యే సోదరుడు తోపుదుర్తి చంద్రశేఖరరెడ్డిపై తాడేపల్లి పట్టణ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంభం సాయిచంద్ ఆధ్వర్యంలో తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. అనుచిత వ్యాఖ్యలుచేసిన చంద్రశేఖరరెడ్డిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.కిరణ్, టి.జీవన్, టి.కిరణ్, బాలజోసఫ్, కె.అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రేపు తనికెళ్ళ భరణికి ఆత్మీయ సత్కారం

ప్రజాశక్తి-తెనాలి:

కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కళాపీఠం బృందం

పట్టణానికి చెందిన తెనాలి రామలింగ కళాపీఠం ఆధ్వర్యంలో ఈనెల 30న సాయంత్రం 6.30 గంటలకు స్థానిక నాజరుపేట ఎన్వీఆర్ కన్వెన్షన్‌లో సినీనటుడు తనికెళ్ళ భరణికి ఆత్మీయ సత్కారం నిర్వహిస్తున్నట్లు కళాపీఠం వ్యవస్థాపకులు, సినీ నటులు వేమూరి విజయభాస్కర్ చెప్పారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ సభా కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కెవి రమణ, విశిష్టఅతిధిగా సినీ డైలాగ్ కింగ్ సాయి కుమార్ పాల్గొంటారన్నారు. శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన సభా కార్యాక్రమం జరుగుతుందని, పలువురు సినీ రచయితలు, దర్శకులు పాల్గొంటారన్నారు. కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. డాక్టర్ సత్యనారాయణ మూర్తి, సుబ్రహ్మణ్యంశాస్త్రి తదితరలు పాల్గొన్నారు.

'ప్రజల మనిషి ఎన్‌టిఆర్'

- పెమ్మసాని థియేటర్‌లో అడవిరాముడు చిత్రాన్ని తిలకించిన జయప్రద

ప్రజాశక్తి-తెనాలి

నటుడిగా, రాజకీయ నాయకుడిగా కోట్లాది మంది అభిమానులను చూరగొన్న నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు ప్రజల మనసి అని, కారణజన్ముడని సినీనటి జయప్రద అన్నారు. ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పురాస్కారాన్ని ఆందుకున్న ఆమె సోమవారం స్థానిక పెమ్మసాని థియేటర్లో ప్రదర్శించిన అడవి రాముడు చిత్రాన్ని తిలకించారు. ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, దర్శకులు కోదండరామిరెడ్డి, సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్‌తో కలిసి చిత్రాన్ని తిలకించిన ఆమె 'ఆరేసుకోబోయి పారేసుకున్నాను- అనే పాట ఆద్యంతం నవ్వుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సినిమా షూటింగ్‌ల నిమిత్తం గతంలో పలుమార్లు తెనాలి వచ్చానన్నారు. ఎన్టీఆర్‌తో కలిసి సాగిన తన నటజీవితాన్ని మననం చేసుకున్నారు. ఎన్టీఆర్ పురస్కారాన్ని అందుకోవటానికి తెనాలి రావటం ఒక మధురమైన అనుభూతిగా చెప్పారు. ఏడాది పాటు ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించటం తెనాలి కళా వైభవానికి నిదర్శనమని, నిర్వాహకులను అభినందించారు. అలాగే ఈ ప్రాంతానికి చెందిన నటుడు కృష్ణతోనూ తన అనుబంధం గొప్పదని, ఆయన మృతి కూడా భాధాకరమన్నారు. బుర్రా సాయిమాధవ్ మాట్లాడుతూ ఎన్టీఆర్, జయప్రద జంట కనుల పంటగా అభివర్ణించారు. అనంతరం థియేటర్ ప్రొప్రైటర్ పెమ్మసాని పోతురాజు అతిధులను సత్కరించారు. కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు, షేక్ జానిభాషా, సింగారావు, కళాకారులు పాల్గొన్నారు.

పల్నాడు స్పందనకు 154 ఫిర్యాదులు

ప్రజాశక్తి - పల్నాడుజిల్లా

ప్రజల సమస్యల పరిష్కరించడం కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం 'స్పందన' కు పెద్ద సంఖ్య లో ప్రజలు తరలి వచ్చి వినతి పత్రాలను అందించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు వాటిని అందజేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 154 మంది ధరఖాస్తు చేసుకున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ప్రజలకు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఉచిత అన్నదానం కార్యక్రమానికి సహకారం అందించారు. దాతలను జిల్లా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డిఆర్ఒ ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపి పరిష్క రించాలని సూచించారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్

కనీస వసతుల్లేకుండా చదివేది ఎలా?

నూజెండ్ల మండలం ఐనవోలు మోడల్ స్కూల్ విద్యార్థినుల ఫిర్యాదు

కనీస వసతులు లేకుండా చదువు ఎలా సాగుతుందని, తమ సమస్యలు పరిష్కరించాలని నూజెండ్ల మండలం ఐనవోలు ఎపి మోడల్ స్కూల్ విద్యార్థినలు కలెక్టర్‌నకు వినతి పత్రం ఇచ్చారు. మోడల్ స్కూల్లో మరుగు దొడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, తాగునీరు లేన, విద్యుత్ సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ లోతేటి శివశంకర్‌నకు ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కావాలని ఆదేశాలు జారీ చేశారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదు

పిన్నబోయిన రమణమ్మ, కండ్లగుంట, వెల్దుర్తి మండలం

పొలం కౌలుకిస్తే కౌలు చెల్లించకుండా భూమి కాళీ చేయకుండా దౌర్జన్యం చేస్తున్న వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నారు. గ్రామానికి చెందిన కేశనబోయిన అంజి అనే వ్యక్తికి భూమి కౌలుకిస్తే చెల్లించకుండా భూమి ఖాళీ చేయకుండా దౌర్జన్యం చేస్తున్నాడు. దీనిపై గతంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్పందనకు ఫిర్యాదు చేశాను. కానిస్టేబుల్ నా చేత సంతకాలు తీసుకుని కేసు అయిపోయిందని చెబుతున్నాడు. నా భూమి నాకిప్పించి న్యాయం చేయాలని వినతి.

పోలీసులు అన్యాయం చేస్తున్నారు

బొప్పూడి నరసింహారావు, వికలాంగుడు, ఎర్రబాలెం,వెల్దుర్తి మండలం

ఇంట్లో దొంగతనం జరిగిందని ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేయకపోగా, స్పందనలో ఫిర్యాదు చేసిన తనను తప్పుదోవ పట్టించి సంతకాలు పెట్టించి సమస్య పరిష్కారం అయ్యిందంటూ పోలీసులు చెబుతున్నారు. తన ఇంట్లో రెండు శవరీల గొలుసు, మాటీలు, రూ.50వేలు నగదు, వివో సెల్‌ఫోన్ అపహరణకు గురయ్యాయి. రెండు నెలల క్రితం ఎస్‌పి కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే గత రెండు వారాల క్రితం ఒక కానిస్టేబుల్ వచ్చి నోటీసు ఇచ్చి సంతకం తీసుకున్నాడు. జిల్లా ఎస్‌పిని కలవనీయకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు. సమస్య పరిష్కరించాలని వినతి.

బీసీల జనగణన వెంటనే తీయాలి

బిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి చెన్నయ్య వినతి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 50 శాతం బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి. 50 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్ సరైన విధానం కాదు. బీసీల్లో కులాలవారీగా జనన గణన వివరాలు వెంటనే సమగ్రంగా తీయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 10 శాతం ఉన్న ఓసీలకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు, 50 శాతం ఉన్న బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి.

హమాలీల కూలి రేటు పెంచాలి

సంఘం ఉప ప్రధాన కార్యదర్శి రావు అంజిబాబు

పౌరసరఫరాల శాఖలో పనిచేస్తున్న హమాలీలకు కూలి రేటు పెంచాలి. కూలిరేట్ల అగ్రిమెంటు ముగిసి నూతన కూలి రేట్ల జీవో వచ్చినప్పటికీ విడుదల చేయకుండా కూలీల పట్ల ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది.వెంటనే హమాలీలకు కూలి ధర పెంచడంతోపాటు పని భద్రత కల్పిస్తూ సొంత గోదాములు నిర్మాణం చేపట్టాలి.



యువతను మోసం చేసిన ముఖ్యమంత్రి

తెలుగు యువత జిల్లా కార్యదర్శి శివారెడ్డి

జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయకుండా రాష్ట్రంలో యువతను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఒక పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. ఉద్యోగాలు లేక డిగ్రీలు, పీజీలు చేసిన నిరుద్యోగులు అందరూ పక్క రాష్ట్రాల్లోకి వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ల నిధులు పక్కదోవ పట్టించడమే కాకుండా బ్యాక్‌లాగ్ పోస్టు భర్తీ చేయకుండా తీరని అన్యాయం చేశాడు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి యువతను ఆదుకోవాలి.

అక్రమ రిజిస్ట్రేషన్‌లపై చర్యలు తీసుకోవాలి

పిడిఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ

అక్రమంగా డబల్ రిజిస్ట్రేషన్లు చేసి ప్రజలను అన్యాయం చేస్తున్న రిజిస్టర్ అధికారులపై చర్యలు తీసుకోవాలి. రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి చెందిన ఎర్రబోలు రమణమ్మకు 80 సెంట్లు వ్యవసాయ భూమి ఉండగా అదే గ్రామానికి చెందిన లక్కు కొండమ్మ, నరసింహారెడ్డి, ఎర్రబోలు నరసింహయ్య కలిసి తప్పుడు రిపోర్టు ద్వారా అక్రమంగా డబల్ రిజిస్ట్రేషన్ చేసి ఇబ్బంది పెడుతున్నారు. అవినీతి పాల్పడ్డ సర్వేయర్, రొంపిచర్ల తహశీల్దార్ అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన సబ్ రిజిస్టర్ అధికారులపై సమగ్ర విచారణ చేపట్టి రమణమ్మకు న్యాయం చేయాలని వినతి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

గుంటూరు స్పందనకు 156 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను పరిశీలించి సత్వరమే హేతుబద్ధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జెసి జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిప్యూటీ కలెక్టర్ లలిత, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 156 మంది అర్జీదారులు స్పందనలో పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతులను అందజేశారు.కార్యక్రమంలో డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, డిపిఓ కేశవరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, డిఎఫ్ఓ మహబూబ్ బాషా, డియంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుమయాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

ఓబులునాయుడు పాలెం పంచాయితీలోని, అంబేద్కర్ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని స్పందనలో అర్జీ అందచేశారు. కాలనీలో 450 ఇళ్లు ఉన్నాయని, కరెంటు మీటర్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి రోజూ డ్రమ్ము నీళ్ల రూ.50లు పెట్టి కొనుగోలు చేస్తున్నామన్నారు. అలాగే రేషన్ కార్డులు మంజూరు చేయాలని, అమ్మఒడి, రేషన్ కార్డు మ్యాపింగ్ కోసం సచివాలయానికి వెళితే వారు చేయట్లేదని ఆవేదన చెందారు. కావున కాలనీలో మౌళిక సదుపాయాలు, కాలనీ వాసులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో బి.శివమ్మ, వి.నీరజ, పి.పరిమళ, భారతి, చిరంజీవి తదితరులున్నారు.

కనీస సదుపాయాలు కల్పించాలి

గత 40 సంవత్సరాలుగా నాయుడుపేట డంపింగ్ యార్డు వద్ద నివశిస్తున్న ఎస్టీ యానాది కులానికి చెందిన చిత్తుకాగితాలు ఏరుకునే తమకు కనీస సదుపాయాలు కల్పించాలని స్పందనలో అర్జీ అందచేశారు. తమలో చాలా మందికి కుల ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు, కరెంటు, త్రాగునీటి సౌకర్యం, ఓటరు ఐడిలు లేవన్నారు. సచివాలయంలో మ్యాపింగ్ చేయకపోవటం వల్ల ప్రభుత్వ అధికారులు మా ఏరియాకు రావట్లేదని, సమస్యలు పట్టించుకునే వారు లేరన్నారు. మినిషి బ్రతకటానికి అవసరమైన నీరు కూడా అందుబాటులో లేక కొనుక్కోవాల్సి వస్తుందని, ప్రతి రోజూ నీటిని కొనుక్కోవటం కష్టంగా ఉందన్నారు. కావున తమ సస్యలను పరిష్కరించాలని, పిల్లలకు పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో మేకల తిరుపత్మ తదితరులున్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కమిషనర్

జిఎంసి స్పందనకు 38 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం నగరపాలక సంస్థ నిర్వహించే స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకుండా సమగ్రం పరిష్కరించాలని విభాగాధిపతులకు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పి.రోజా తెలిపారు. నగర కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం కమిషనర్ చాంబర్‌లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం 16, ఇంజినీరింగ్ విభాగం 12, ప్రజారోగ్య విభాగం 5, రెవెన్యూ విభాగం 3, ఉపా సెల్ 2 ఫిర్యాదులు, మొత్తం 38 ఫిర్యాదులు అందాయి. వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి, సిఎంఓహెచ్ డాక్టర్ విజయ లక్ష్మి, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్ పాల్గొన్నారు.